
ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
సోమవారం | 01 జూన్, 2026 | పేజీలు :04

## 'రుద్రమ' బ్రాండ్‌తో మహిళా ఆత్మగౌరవానికి కొత్త అధ్యాయం




వివరాలు మెయిన్‌లో...





# త్రివేణి సంగమ తీరం... భక్త జన తరంగం

మెయిన్‌లో...











# అంత్యపుష్కరాలను ఎటిఎంగా మార్చుకున్న దుద్దిళ్ల కుటుంబం

## మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**ప్రజాపక్షం/భూపాలపల్లి/కాళేశ్వరం:**కాళేశ్వరం క్షేత్రంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామని చెప్పుకునే సరస్వతీ అంత్య పుష్కరాలు దుద్దిళ్ల కుటుంబానికి ఏటీఎంగా ఉపయోగపడుతున్నా యని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆరోపించారు. మహదేవపూర్ మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం క్షేత్రంలో సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ శైలజ దంపతులు ఆదివారం పుష్కర స్నానం ఆచరించి శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, కాళేశ్వర క్షేత్రంలో నిర్వహించిన ఆది పుష్కరాల్లో ఏ ధోరణి అవలంబించారో అదే ధోరణి అంత్యపుష్కరాల్లో అవలంబించారని ఆరోపించారు. రూ.30కోట్లు వెచ్చించి వాటిని పూర్తిగా మింగేసినట్లుగా తాను భావిస్తున్నట్లు చెప్పారు. ఇక్కడ వేసిన టెంట్లు షామియానాలు ఎండోమెంట్ నుంచే పెడుతారని, వాటికి అడిట్ ఉండదని అడిగినా చెప్పరన్నారు. అంత్యపుష్కరాలకు 40లక్షల మంది భక్తులు వస్తారని అంచనా వేశారని,గొప్పగా ప్రచారం చేయడంతో చిరు వ్యాపారులు పుష్కరాల్లో ఏదో కొంత ఆదాయం పొందవచ్చని పెద్ద ఎత్తున సామగ్రిని తెచ్చి పెట్టుకున్నారని, కానీ ఇప్పటి వరకు భక్తులు రాక ఐదుశాతం కూడా వ్యాపారం జరుగలేదని తలలు పట్టుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించకుండా నోట్లు దండుకోవడానికే కార్యక్రమాలు చేస్తున్నారని సాయంత్రం వేళలో లైటింగ్ పెట్టి షోపుటప్‌లు చేస్తున్నారని,ఇప్పటి వరకు సరస్వతీ అమ్మవారిపై మండపం పూర్తి చేయలేదని, రోడ్ల పనులు కాలేదన్నారు.బార్యాభర్తలు కాళేశ్వరంను ఏటీఎంలా మార్చుకుని వేల కోట్లు ఇక్కడే సంపాదించుకుంటున్నారని,ఓట్లు వస్తే నోట్ల సంచుల కోసం అనేక రకాల దోపిడీలు చేస్తున్నారని ఆరోపించారు. వచ్చే ఏడాదిలో గోదావరి పుష్కరాలు రాబోతున్నయని అప్పటికైనా దుద్దిళ్ల దంపతులు దోపిడి ఆపాలని ప్రజల కోసం ఈ ప్రాంత ప్రతిష్ట,కాళేశ్వర ఆలయ ప్రసిద్ధి పెంచడానికి పని చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# సిఎం సహాయనిధి చెక్కు పంపిణీ

**ప్రజాపక్షం/గూడూరు;**గూడూరు మండలంలోని గాజులగట్టు గ్రామానికి చెందిన కుండే కట్టయ్య(ఐలయ్య కుమారుడు)కు ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎంఆర్ఎఫ్) నుంచి మంజూరైన రూ 33.000 ఆర్థిక సాయానికి సంబంధించిన చెక్కును ఆదివారం గ్రామంలో అందజేశారు.ఈసందర్భంగా రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎండీ యాకుబ్ పాషా సర్పంచ్ భట్టు మౌనిక సుధీర్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు సీఎం సహాయ నిధి ఎంతో అండాగా నిలుస్తోందని పేర్కొన్నారు.లబ్దిదారుడికి చెక్కు మంజూరు కావడానికి ప్రత్యేక చొరవ చూపిన ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ ఎంపిబలరాం నాయక్ రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్‌రెడ్డిలకు కుటంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేదల పక్షాన నిలుస్తుందని వారు అన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు ఎల్లి కట్టి వెంకన్న బొడ రవి శ్రీరాములు సాయి మాలిపాషా గౌరయ్య కామగాని శ్రీనువాస్ విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఎస్‌సి సెల్ చైర్మన్‌గా మట్టేవాడ తిరుపతి

**ప్రజాపక్షం/ములుగు:**టిపిసిసి స్టేట్ ఎస్‌సి సెల్ చైర్మన్‌గా ఇటీవలే జారీచేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్‌సి సెల్ చైర్మన్‌గా ములుగు మండలం ఇంచర్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్టేవాడ తిరుపతిని నియమించగా ఆదివారం ములుగు మండలంలోని ఇంచర్ల ఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం జరుపగా మట్టేవాడ తిరుపతికి ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్, రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ఎస్‌సి సెల్ చైర్మన్‌గా నియామక పత్రాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మట్టేవాడ తిరుపతి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్‌సి సెల్ చైర్మన్‌గా నియమించినందుకు ములుగు రాష్ట్ర మంత్రి ధనసరి సీతక్కకు, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్‌కు సహకరించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, కిసాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, ములుగు మండల పార్టీ అధ్యక్షుడు ఎండి చాంద్ పాషా, ఇంచర్ల సర్పంచ్ మునిసేపల్లి కుమార్ గౌడ్, జిల్లా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ పావుశెట్టి కుటుంబానికి జర్నలిస్టుల పరామర్శ



**ప్రజాపక్షం/భూపాలపల్లి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఆంధ్రప్రభ స్టాఫ్ రిపోర్టర్ పావుశెట్టి శ్రీనివాస్ తండ్రి పావుశెట్టి సాంబయ్య మృతిపై జయశంకర్ భూపాలపల్లి జిల్లా సీనియర్ జర్నలిస్టులు ఎర్రం సతీష్ కుమార్, చెరుకు సుధాకర్, ముల్కల లక్ష్మారెడ్డిలు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఆదివారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి లోని వారి నివాసానికి వెళ్లిన సీనియర్ జర్నలిస్టులు సాంబయ్య చిత్రపటానికి పూలమా లలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మృతికి గల కారణాలను తెలుసుకొని ధైర్యం చెప్పారు. సాంబయ్య మరణం కుటుంబానికి తీరని లోటని పేర్కొంటూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# నూతన వస్త్రాలు, ఒడి బియ్యం సమర్పించిన మహిళలు



**ప్రజాపక్షం/భూపాలపల్లి/కాళేశ్వరం:**జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా భక్తుల రాకపోకలతో త్రివేణి సంగమ తీరం కళకళలాడుతోంది. తె లుగు రాష్ట్రాల నలు మూలల నుంచి భారీ సంఖ్యలో తరలివచ్చిన భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పుష్కర ఘాట్ తీర ప్రాంతం వద్ద వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తజనంతో ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది. వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పనికర గ్రామానికి చెందిన దేసూ ఉమారాణి, దేసూ శోభారాణిలు భక్తిశ్రద్ధలతో నదీ మాతకు నూతన వస్త్రలు, ఓడి బియ్యం సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. నదీ తీరం భక్తుల భక్తి పారవశ్యంతో నిండిపోయి సరస్వతీ తల్లి కరుణాకటాక్షాలు అందరికీ లభించాలని భక్తులు వేడుకున్నారు. పుష్కర స్నానం ద్వారా పాప విమోచనం, పుణ్యఫల ప్రాప్తి కలుగుతుందని విశ్వసిస్తున్న భక్తులు కుటుంబ సమేతంగా తరలివచ్చి ఆధ్యాత్మిక ఆనందాన్ని ఆస్వాదిస్తున్నారు. కాళేశ్వరం క్షేత్రం భక్తజన సందోహంతో మారుమోగుతుండగా, సరస్వతి అంత్య పుష్కరాలు భక్తులకు అపూర్వమైన ఆధ్యాత్మిక అనుభూతిని అందిస్తున్నాయి.

# భద్రకాళీ దేవాలయానికి బయలుదేరిన ధ్వజస్తంభం



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:**కాకతీయుల ఇలవేల్పు దైవమైనటువంటి ఓరుగల్లు భద్రకాళి అమ్మవారు భద్రాచలం దమ్మయ్యగూడెం, తిమ్మంపేట అడవుల నుండి భద్రకాళి దేవస్థానానికి 55 అడుగుల ధ్వజస్తంభం బయలుదేరింది. సోమవారం ఉదయం వరంగల్‌లోని సుబ్రహ్మణ్యేశ్వర టింబర్ సామిల్‌కు చేరుకుంటుంది. అక్కడ భద్రాచలం నుండి తీసుకువచ్చినటువంటి నా రేప కర్రను మిగిలిన ధ్వజస్తంభం పనులను తమిళనాడు దేవాలయాల శిల్పిలతో సవరణ చేసిన అనంతరం జూన్ మొదటి వారంలో వేద పండితులు నిర్వహించిన ముహూర్తానికి ధ్వజస్తంభాన్ని ఊరేగింపుగా తీసుకొచ్చి వేద పండితులతో ధ్వజ స్తంభ నిర్మాణ పునర్ ప్రతిష్ట కార్యక్రమం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ భద్రకాళి దేవస్థానం ధర్మకర్తలు గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, ఓరుగంటి పూర్ణచందర్, భారతి వెంకటేశ్వర్లు, తోగరు క్రాంతి, మోత్కూరి మయూరి రామేశ్వర్, పాలడుగుల అంజనేయులు, అనంతుల శ్రీనివాస్, బింగి సతీష్, తదితరులు పాల్గొన్నారు

# పొమ్మలమ్మ జాతరలో పాల్గొన్న బడే నాగజ్యోతి

**ప్రజాపక్షం/తాడ్వాయి:**తాడ్వాయి మండలం కాల్వపల్లి గ్రామంలో జరుగుతున్న పీర్ల వారి ఇలవేల్పు పొమ్మలమ్మ జాతరకు ములుగు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి పాల్గొని దేవతకు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు పీర్ల నరేష్, గజ్జెల మహేష్, మాజీ సర్పంచ్‌లు సిద్దబోయిన శివరాజ్, నాయకులు గోపినైన కొమురయ్య, పీర్ల చలమయ్య, బడే యాదగిరి, సోలం వెంకన్న, యూత్ అధ్యక్షులు కోట సురేష్, సంతోష్‌చారి, ఆవుల శ్రీను, సంకే ప్రణయ్, కొమరం సిద్దు, తదితరులు పాల్గొన్నారు.

# అటవీశాఖకు నూతన ఎఫ్ఆర్‌ఒగా వంశీకృష్ణ



**ప్రజాపక్షం/కొత్తగూడ/గూడూరు;**కొత్తగూడ మండల అటవీశాఖ అధికారిగా (ఎఫ్ఆర్ఒ) ఎస్. వంశీకృష్ణ నియమితుల య్యారు.అటవీశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరుకు ఆయన కొత్తగూడ బదిలీపై రానున్నారు. గతంలో ములుగు జిల్లాలోని వాజే డు వెంకటాపురం మండలాల్లో అటవీశాఖ అధికారిగా సేవలందించిన వంశీకృష్ణకు శాఖాపరమైన అనుభవం ఉంది. ఇప్పటివ రకు కొత్తగూడలో విధులు నిర్వహిస్తున్న ఎఫ్ఆర్ఒ వజహిత్ బదిలీపై పస్ర రేంజ్‌కు వెళ్లగా ఆయన స్థానంలో వంశీకృష్ణ బాధ్యతలు స్వీకరించనున్నారు.కొత్తగూడ అటవీ ప్రాంతాల సంరక్షణ అటవీ సంపద పరిరక్షణతో పాటు పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేస్తారనే ఆశాభావాన్ని అధికారులు వ్యక్తం చేస్తున్నారు.నూతన అధికారికి స్థానిక ప్రజాప్రతినిధులు అటవీశాఖ సిబ్బంది స్వాగం పలుకుతూ మండల అభివృద్ధికి ఆయన సేవలు ఉపయోగపడాలని ఆకాంక్షించారు.

# హజ్రత్ సయ్యద్ జమాలే బహార్ బాబా ఉర్సు మహోత్సవం



**ప్రజాపక్షం/ నర్సంపేట :** నర్సంపేట పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద గల హజ్రత్ సయ్యద్ జమాలే బహార్ బా బా (రహ్మతుల్లాహి అలైహి) వార్షిక ఉర్సు మహోత్సవం ఘనంగా నిర్వహించారు. 28వ తేదీ గురువారం సా యంత్రం మగ్రిబ్ నమాజ్ అనంతరం సందల్ కార్యక్రమం ప్రారంభమై భక్తుల సమక్షంలో ప్రార్థనలు నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన వీధుల గుండా సందల్ ఊరేగింపు శా ంతియుతంగా సాగింది. 29వ తేదీ శుక్రవారం రాత్రి 7:30 గంటలకు ఫాతిహా ఖానీ నిర్వహించబడింది. అనంతరం రాత్రి 8:00 గంటలకు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేసి, పెద్ద సంఖ్యలో వచ్చిన భక్తులకు ప్రసాదం పంపిణీ చే యబడింది. రాత్రి 8:30 గంటలకు ప్రసిద్ధ మౌలానా షా హిద్ రజా, రయాన్ రజా గారి ద్వారా బయాన్ కార్యక్ర మం నిర్వహించగా, రాత్రి 9:00 గంటలకు ఖవ్వాలి కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తులను అలరించిం ది.ఈ ఉర్సు మహోత్సవంలో నర్సంపేట, పరిసర ప్రా ంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమా న్ని విజయవంతం చేశారు. ఈకార్యక్రమం మొత్తం శాంతియుతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సహకరించిన దాతలు, స్వచ్ఛంద సేవకులు, పోలీసు శాఖ, మీడియా ప్రతినిధులకు జమాలే బహార్ దర్గా కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్గా అధ్యక్షులు మహమ్మద్ అహ్మద్, గౌరవ అధ్యక్షులు మహమ్మద్ అఫ్జల్, ముర్షద్, హాజీ పాషా, జామే మస్జిద్ కమిటీ అధ్యక్షులు మీర్జా మసూద్ అలీ బెగ్, 19వ వార్డ్ కౌన్సిలర్ సలావుద్దీన్ అయ్యూబ్ ఖాన్, ఖలీల్, జలీల్, మజిద్, వజీర్, రబ్బాని, యాకుబ్, రషీద్, సలీం, రియాజ్, ఖాదర్, ఖాసీం, అఫ్జల్, సర్వర్, ముస్తాక్, అఖిల్, జాహెద్, హఫీజ్, అఫ్రోజ్, మున్నా, వజూ, ఇమ్రాన్, తదితర కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# బాసర ఐఐఐటిలో ప్రవేశం సాధించిన చల్వాయి విద్యార్థిని పూజ

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:**జడ్పి ఉన్నత పాఠశాల చల్వాయి విద్యార్థిని పూజ బాసర ఐఐఐటీలో ప్రవేశం సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చింది ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థినిని ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు అభినందించి సన్మానించారు ప్రధానోపాధ్యాయులు కాటం మల్లారెడ్డి మాట్లాడుతూ పూజ సాధించిన విజయం ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు కష్టపడి చదివితే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కూడా ఉన్నత లక్ష్యాలను చేరుకోవచ్చని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ టి హరిత ఉపాధ్యాయులు సోలి పురం చంద్రారెడ్డి రమాదేవి శ్రీనివాసరావు చాపబాబు రమణ మూర్తి శంకరయ్య శ్రీదేవి సుధాకర్ సారయ్య అన్నపూర్ణ అవంతిక వెంకటేష్ తదితరులు పాల్గొని పూజను అభినందించారు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మరోసారి తమ ప్రతిభను చాటరని ఈ విజయం మరెందరికో స్ఫూర్తిగా నిలవాలని వారు ఆకాంక్షించారు.

## బాధిత కుటుంబానికి బిఆర్ఎస్ నాయకుల పరామర్శ



**ప్రజాపక్షం/రాయపర్తి:**మండలంలోని పెరికేడ్ గ్రామానికి చెందిన కొంకట మల్లయ్య ఇటీవల వడ దెబ్బ తగిలి మరణించగా ఆదివారం బాధిత కుటుంబాన్ని బిఆర్ఎస్ నాయకులు పరామర్శించి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ తరుపున క్వింటా బియ్యం, ఆయిల్ క్యాన్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు లేతకుల రంగారెడ్డి, ఐత రామ్‌చందర్, చిన్నాల రాజబాబు, బండి రాజబాబు, గ్రామ పార్టీ మాజీ అధ్యక్షుడు బొమ్మెర వీరస్వామి, గ్రామ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి అమ్జద్ పాషా, వార్డు మెంబర్ ఆకారపు దేవి, పుట్ట అశోక్, నిమ్మల రాజు, కోలుకొండ మధు, బండి నర్సయ్య, బండి ఎల్లయ్య, పుట్ట ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎఇఒ శిల్పకు ఘనసన్మానం

**ప్రజాపక్షం/వేలేరు:** వేలేరు మండలంలోని సోడశపల్లి క్లస్టర్ రైతు వేదికలో ఎఇఒగా విధులు నిర్వహించిన శిల్పను ఎర్రబెల్లి గ్రామసర్పంచ్ కాలేరు శ్రావన్‌కుమార్ ఆదివారం గ్రామపంచాయితీ కార్యాలయంలో శాలువాతో ఘనసన్మానం చేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎఇఒ శిల్ప గ్రామంలోని రైతుల పట్ల అనుకూలంగా ఉంటూ రైతు సమస్యలపై అనునిత్యం స్పందించేదని తెలిపారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖఅధ్యక్షుడు ముద్దసాని వరుణ్,కిశోర్, గంగారపు రాజు తదితరులు ఉన్నారు.

## డాక్టర్ పట్టా అందుకున్న నారగాని దివ్య

**ప్రజాపక్షం /నడికూడ :** హనుమకొండ జిల్లా నడికూడ మండల కేంద్రానికి చెందిన నారగాని అనిత–రమేష్ దంపతుల కుమార్తె నారగాని దివ్య వైద్య విద్యను విజయవంతంగా పూర్తిచేసి డాక్టర్ పట్టా అందుకున్నారు.కర్ణాటక రాష్ట్రంలోని శ్రీ సత్యసాయి కాలేజ్ ఆఫ్ హోమియోపతిక్ మెడికల్ సైన్సెస్ అండ్ హాస్పిటల్‌లో హోమియోపతి వైద్య విద్యను అభ్యసించిన ఆమె ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ పట్టాను స్వీకరించారు.సామాన్య మధ్యతరగతి కుటుంబానికి చెందిన తాను కష్టపడి వైద్యురాలిగా ఎదగడం ఆనందంగా ఉందని దివ్య తెలిపారు. భవిష్యత్తులో పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే తన లక్ష్యమని పేర్కొన్నారు.ఈసందర్భంగా గ్రామస్తులు, బంధుమిత్రులు ఆమెను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎస్సి వర్గీకరణ ఫలాలను సద్వినియోగం చేసుకోవాలి

### గద్దల సుకుమార్ మాదిగ ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు

**ప్రజాపక్షం / వేలేరు :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎస్ఇఇపిసి సర్వే నివేదికలో అక్షరాస్యతలో మాదిగ కులానికి చెందిన వారు తీవ్రంగా వెనుకబడి ఉన్నారని ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షుడు బండారి సురేందర్ మాదిగ,ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు గద్దల సుకుమార్ మాదిగ అన్నారు.శనివారం వేలేరు మండలంలోని పీచర గ్రామంలో గ్రామఅధ్యక్షుడు కొయ్యడ రాకేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅథిధిగా హాజరై మాట్లాడారు.పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు గో టు విలేజ్ కార్యక్రమంలో భాగంగా మాదిగలకు విద్యయొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ అక్షరాస్యతను పెపొందించడం కోసం ప్రతిగ్రామంలో చైతన్య సమవేశాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు అందులో భాగంగానే గో టు విలేజ్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు .ప్రస్తుతం తెలంగాణలో ఎస్సి వర్గీకరణ అమలు జరుగుతున్నందున 9 శాతం రిజర్వేషన్ సదుపాయాలు ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు.అత్యంత పేదరికంతో ఉన్న మాదిగలు ఆర్థికంగా ఎదగాలి అంటే చదువు ఒక్కటే మార్గమని అన్నారు.పద్మశ్రీ మంద కృష్ణమాదిగ గారి ముప్పై సంవత్సరాల సుదీర్ఘ పోరాట ఫలితంగా ఎస్సి వర్గీకరణ ఫలాలను సాధించుకోవడం జరిగిందని ఈవర్గీకరణ ఫలాలు ప్రతి మా దిగ పౌరుడు అనుభవించాలనే ఉద్దేశంతోనే గ్రామాలలలో చదువు మధ్యలో ఆపేసిన విద్యార్థులు మల్లీ చదువుపై దృష్టి సారించి చదువుకోవాలని ప్రభుత్వ ఉద్యోగా ల్లో ఉత్సాహంతో ఉన్న యువత ముందుకు రావడంకోసం సం ఎంఆర్‌పిఎస్ అండగా నిలబడుతోందని తెలిపారు .కార్యక్రమంలో ఎంఎస్‌పి జిల్లా కార్యదర్శి తిప్పారపు మల్లేష్‌మాదిగ,ఎంఆర్‌పిఎస్ మండలఅధ్యక్షుడు హనుమకొండ మనోజ్ మాదిగ,మండలఅధికారప్రతినిధి రామంచ యేసు,ఎంఎస్‌పి మండలప్రధానకార్యదర్శి అక్కల శంకర్ మాదిగ, మేకల విక్రమ్,ఏలూరి తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన పోలీస్‌లకు సత్కారం



**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ విభాగంలో సుదీర్ఘ కాలంగా విధులు నిర్వహించి ఆదివారం పదవీ విరమణ చేస్తున్న పోలీస్ అధికారులను పరిపాలన విభాగం అదనపు డిసిపి రవి ఘనంగా సత్కరించారు. పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమములో పరిపాలన విభాగానికి చెందిన అదనపు డిసిపితో పాటు ఇతర పోలీస్ అధికారులు పదవీ విరమణ చేసిన ఎస్.ఐయం. డి నజీర్, ఆర్. ఎస్. ఐ రవికుమార్, ఏ. ఆర్. ఎస్. ఐ లు రమేష్ , మల్లారెడ్డి, హెడ్ కానిస్టేబుళ్ల నారాయణ, అశోక్ లను అధికారులను పూలమాల వేసి, శాలువ కప్పి ఘనం సత్కరించి జ్ఞాపిలను అందజేశారు. ఈ సందర్భంగా అదనపు డిసిపి మాట్లాడుతూ పదవీ విరమణ పోలీస్ అధికారులు అనంతరం కుటుంబ సభ్యులతో గడపాలని, ఏదైన సేవ కార్యక్రమాల్లో పాల్గొనాలని, ముఖ్యంగా పదవీ విరమణ అనంతరం ప్రభుత్వ ప్రయోజనాల ద్వారా వచ్చే డబ్బు ఎవరికి అప్పుగా ఇవ్వకుండా జాగ్రత్తగా తమ కుటుంబాల అవసరాల కోసం వినియోగించుకోవాలని ఆదనపు డిసిపి తెలిపారు. ఈ కార్యక్రమములో ఏ. ఆర్ ఆదనపు డిసిపి సురేష్ కుమార్ , శ్రీనివాస్, ఏసిపిలు నాగయ్య, ఆంతయ్యా, ఆర్. ఐ లు సతీష్, శ్రీధర్ , ఆర్. ఎస్. ఐ శ్రావణ్ కుమార్ తో పాటు పదవీ విరమణ చేసిన పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## హనుమకొండలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం

**ప్రజాపక్షం/హనుమకొండటౌన్:**ధూమపానం, పొగాకు ఉత్పత్తుల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ. అప్పయ్య పిలుపునిచ్చారు.ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా హనుమకొండలోని పబ్లిక్ గార్డెన్‌లో అవగాహన సదస్సు, వివిధ రకాల పోస్టర్ల ప్రదర్శనతో పాటు హెడ్ పోస్ట్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ శాఖ సహకారంతో నిషేధిత పొగాకు ఉత్పత్తులను విక్రయించే దుకాణాలపై ఆకస్మిక దాడులు నిర్వహించి కేసులు నమోదు చేయడంతో పాటు జరిమానాలు విధించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేసే వారికి సిగరెట్, ఇతర పొగాకు నియంత్రణ చట్టం (సిఒటిపిఎ) సెక్షన్ 4 ప్రకారం జరిమానా విధించబడుతుందని తెలిపారు. అలాగే పాఠశాలలు, కళాశాలల్లో యువతకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు విద్యాసంస్థల పరిసరాల్లో 100 గజాల పరిధిలో పొగాకు ఉత్పత్తుల విక్రయాలను నిరోధించేందుకు సంబంధిత ప్రభుత్వ శాఖలు, కమిటీ సభ్యుల సహకారంతో చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. శ్రీనివాస హార్ట్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్ట ర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచంలో భారతదేశం పొగాకు వినియోగంలో రెండవ స్థానంలో ఉంద ని, ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా సుమారు 80 లక్షల మంది పొగాకు సంబంధిత వ్యాధులతో మరణిస్తున్నారని తెలిపారు. ప్రముఖ పల్మనాలజిస్ట్ డాక్టర్ రమేష్ మాట్లాడుతూ ధూమపానం, ఇతర పొగాకు ఉత్పత్తుల వినియోగం వల్ల ఊపిరితిత్తులు మాత్రమే కాకుండా శరీరంలోని దాదాపు అన్ని అవయవాలపై తీవ్ర ప్రభావం పడుతుందని హెచ్చరించారు. ఎన్‌సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రీనివాస్, పబ్లిక్ గార్డెన్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడుజి. రాజిరెడ్డి, హెల్పింగ్ హ్యాండ్ సొసైటీ డిఅడిక్షన్ సెంటర్ నిర్వాహకులు రాము, జిల్లా మాస్ మీడియా అధికారి వి. అశోక్ రెడ్డి, ఎన్ సిడి సోషల్ వర్కర్ నరేష్, సూపర్వైజర్ శ్రీనివాస్ రెడ్డి, జిడబ్ల్యూఎంసి హెల్త్ సూపర్వైజర్లు, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు, వాకర్స్, పలువురు సందర్శకులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ చేసిన మున్సిపల్ ఉద్యోగికి ఘన సన్మానం



**ప్రజాపక్షం/ఖిలావరంగల్:**వరంగల్ కొత్తవాడకు చెందిన మున్సిపల్ ఉద్యోగి రాటిపెల్లి నరసింహారావు ఉద్యోగ పదవి విరమణ కార్యక్రమం ఆదివారం ఇన్నర్ విల్ క్లబ్‌లో జరిగింది. ఈ పదవి విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి శాలువాతో సత్కరించి అనంతరం రాజనాల మాట్లాడుతూ మున్సిపల్ నీటి సరఫరా విభాగంలో గత 42 సంవత్సరాలు సేవలందించి మంచి పేరు తెచ్చుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ టి రమేష్ బాబు, రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ పాలారపు కృష్ణమూర్తి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పోలేపాక ప్రసాద్, మట్టవాడ కుమార్, ఎఇలు, డిఇలు, సహచర మున్సిపల్ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎర్రబెల్లి పరామర్శ

**ప్రజాపక్షం/రాయపర్తి:**వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొండూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు శాస్త్రబోయిన యాకయ్య తల్లి శాస్త్రబోయిన ముత్తమ్మ, కాట్రపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుల కర్నె సోమయ్య, పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పల్లె నర్సమ్మ ఇటీవల అనారోగ్యాలతో మరణించగా ఆదివారం వారి చిత్రపటాలకు రాష్ట్ర మాజీ మంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎర్రబెల్లి దయాకర్‌రావు నివాళులు అర్పించి బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు జీనుగు అనిమిరెడ్డి, రంగు కుమార్ గౌడ్, పోగులకొండ వేణు, గిరుక సురేష్, ముద్రబోయిన శ్రీనివాస్, పుల్లా ఎల్లా గౌడ్, సుధాకర్, జీవన్, తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతితో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయి: సిపి



**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** పోలీస్ అధికారులకు పదోన్నతి తో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ సింగ్ తెలియజేశారు. వరంగల్ పోలీస్ కమిషనర్ లో ఏఏస్‌ఐ గా విధులు నిర్వహిస్తున్న సయ్యద్ సిరాజ్ పాషా, ఏఎస్ ఐ గా పదోన్నతి పొందిన రాజేంద్ర ప్రసాద్ ఆదివారం వరంగల్ పోలీస్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్ప గుచ్చాలని అందజేశారు. అనంతరం పదోన్నతి పొందిన అధికా రుల భుజాలపై పోలీసు కమిషనర్ చేతుల మీదుగా పదోన్నతి చిన్నహాలను అలంకరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల నమ్మకానికి తగ్గట్లుగా విధులు నిర్వహిస్తూ, ప్రజల అభిమానాన్ని పొందాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ఏసిపిజితేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## తలసేమియా చిన్నారుల కోసం రక్తదాన శిబిరం




**ప్రజాపక్షం/హనుమకొండ:** తలసేమియా బాధిత చిన్నారులకు అవసరమైన రక్తాన్ని అందించి వారి ప్రాణాలను కాపాడే లక్ష్యంతో, ఎన్ఎస్ఎస్ ఫౌండేషన్ వరంగల్ ఆధ్వర్యంలో ఆదివారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ సెంటర్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎన్ఎస్ఎస్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి అనిశెట్టి వెంకటేష్ కుమార్తె అనిశెట్టి విశిష్ట కావేరి పుట్టినరోజు సందర్భంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఇ. వి. శ్రీనివాస్ రావు రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి రక్తదాతలకు ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తలసేమియా బాధిత చిన్నారులకు నిరంతరం రక్తం అవసరమవుతుందని, యువత స్వచ్ఛందంగా రక్తదానం చేసి వారికి జీవనాధారంగా నిలవాలని పిలుపునిచ్చారు. రక్తదానం మహాదానమని, ఒక యూనిట్ రక్తం పలువురి ప్రాణాలను కాపాడగలదని అన్నారు.ఇటీవల సింగపూర్ పర్యటనలో గమనించిన విధంగా, రక్తదాతలకు మూడు నెలల తరువాత తిరిగి రక్తదానం చేయడానికి అర్హత వచ్చినప్పుడు ఎస్ఎంఎస్ ద్వారా సమాచారం అందించే విధానాన్ని హనుమకొండ రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్‌లో కూడా అమలు చేయడానికి పాలకవర్గం పరిశీలన చేస్తుందని తెలిపారు.తలసేమియా బాధితులను ఆదుకునేందుకు ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించిన ఎన్ఎస్ఎస్ ఫౌండేషన్ ప్రతినిధులకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ఫౌండేషన్ చైర్మన్ నాగవెళ్ళి నరేందర్ మాట్లాడుతూ, తలసేమియా చిన్నారుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఫౌండేషన్ చైర్‌పర్సన్ నాగవెళ్ళి సరిత, రెడ్ క్రాస్ వైద్యులు డా. మొహమ్మద్ తాహెర్ మసూద్, కన్నె రాజు (స్విమ్మర్ రాజు), శాశ్వత సభ్యులు జి. రవి, రెడ్ క్రాస్ సిబ్బంది గుల్లెపెల్లి శివకుమార్, జగదీశ్వర్, పురుషోత్తం, వినయ్, చిన్న పోశాలు, రక్తదాతలు, స్వచ్ఛంద సేవకులు పాల్గొన్నారు.

**తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలకు ఆహ్వానం**

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, సుబేదారి–హనుమకొండ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు 02062026 (మంగళవారం) ఉదయం 7.00 గంటలకు రెడ్ క్రాస్ ఆవరణలో నిర్వహించబడనున్నాయి.ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్, రెడ్ క్రాస్ సొసైటీ ఉపాధ్యక్షులు ఎన్. రవి ముఖ్య అతిథిగా హాజరవుతారు. రెడ్ క్రాస్ శాశ్వత సభ్యులు, వాలంటీర్లు, సేవా కార్యకర్తలు మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రెడ్ క్రాస్ పాలక మండలి సభ్యులు కోరారు.

## పేకాట రాయుళ్ల అరెస్టు

**ప్రజాపక్షం/టేక్మాల్:** పేకాట ఆడుతున్న వ్యక్తు లపై పోలీసులు దాడి చేసి ఆరుగురిని అరెస్ట్ చేశారు. ఎస్ఐ అరవింద్ తెలిపిన వివరాల ప్రకారం... మండల పరిధిలోని సర్మన్కుంట తాండా శివారులో శనివారం రాత్రి పేకాట ఆడుతున్నారు. నమ్మదగిన సమాచారం మేరకు పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో ఆరుగురిని అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ.22,150 నగదు, సెల్ ఫోన్లు , 3 బైక్లు, ఒక ఆటోను స్వాధీనం చేసుకోని కేసు నమోదు చేశారు.

## రేగోడ్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**ప్రజాపక్షం/రేగోడు:** రేగోడ్ ఉన్నత పాఠశాలలో చదివిన 20192010 బ్యాచ్ విద్యార్థుల ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించారుపూర్వ విద్యార్థుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు అనతరం ఉపాధ్యాయులకు సన్మానం చేశారు

## కొమురవెల్లి మల్లన్న ఆలయానికి ఏసి అందజేత..

**ప్రజాపక్షం/కొమురవెల్లి:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి మల్లన్న స్వామిని ఆదివారం ప్రిన్స్‌పల్ సీనియర్ సివిల్ జడ్జి ఎన్ .సంతోష్ కుమార్ కుటుంబ సభ్యులుతో కలిసి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం భక్తుల సౌకర్యార్థం ఆలయ ప్రాంగణంలో వినియోగించేందుకు తన సొంత ఖర్చులతో ఏసీని ఆలయ అధికారులకు విరాళంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు,అలయ అధికారులు పాల్గొన్నారు.

## ఆలయం వద్ద పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు



**ప్రజపక్షం/కౌడిపల్లి:** మండల పరిధిలోని తునికి గ్రామ శివారులో గల శ్రీ నల్ల పోచమ్మ ఆలయం ఆదివారం రోజు న భక్తులతో రద్దీ నెలకొంది వేలాదిమంది భక్తులు దూర ప్రా ంతాల నుండి వచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నా రు. భక్తులు అమ్మవారికి బోనాలు ఓడి బియ్యం నూతన వస్త్రలు సమర్పించారు. ఆలయ పూజారి శివప్ప, రాజేశ్వర్ శర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయ ఈవో రంగారావు భక్తులకు ఎలాంటి ఇబ్బందుల తలెత్తకుండా తాగునీటితోపాటు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాట్లు చేయించారు. ప్రత్యేక కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ తాళ్ల శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ ప్రభాకర్ చారి, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ లు గోపాల్ రెడ్డి, సాయ గౌడ్, అమర్ సింగ్, చల్లా మల్లేశం, సర్పంచ్ ధనలక్ష్మి శేఖర్, ఉప సర్పంచ్ మధుసూదన్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ కొండల్ రెడ్డి, నాయకులు తా ళ్ల శ్రీకాంత్ రెడ్డి, తాళ్ల విష్ణువర్ధన్ రెడ్డి, మాణిక్య రెడ్డి, తీగల శంకర్, సతీష్ గౌడ్, కిరణ్ గుప్తా, చల్ల కుమా ర్, జూనియర్ అసిస్టెంట్ వెంకటరెడ్డి, ఆలయ సిబ్బంది అశోక్, రాజు, పాల్గొన్నారు.

## జూన్‌లో కథ చెబుతా వింటారా కథల పోటీ

**ప్రజాపక్షం/హనుమకొండటౌన్:** హనుమకొండకు చెందిన సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ వినూత్న ప్రయోగం చిన్నారులకు తెలుగు పట్ల మక్కువ పెంచాలని, అమ్మ భాష ఐన తెలుగు భాషని గౌరవించాలని, మరుగున పడుతున్న తెలుగు భాష సంస్కృతి ని వికసింపజేయాలనీ, తెలుగు భాష మీద పట్టు, పదాల కూర్పు, సమయస్ఫూర్తి, వాక్య నిర్మాణం, భాష సరళత, విలువలు, పద ధ్గారలత, చక్కని వ్యాఖ్యనం ఇవ్వన్నీ పెంపొందించే దిశగా కథ చెబుతా వింటారా అనే పేరుతొ కథలు చెప్పే పోటీని నిర్వహిస్తున్నామని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ మంజుల సాగంటి ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ లో ఈ పోటీ నిర్వహిస్తామని చిన్నారులు వారి పేరు వివరాలు 8143643337 నెంబర్ లో నమోదు చేసుకోవాలని ఆమె తెలిపారు. చిన్నారుల చేత ఇంట్లోనే 2 నిముషాలు నిడివి గల నీతి, విలువలు కలిగిన ఒక కథను చెప్పించి వీడియో తీసి వాట్సాప్ కు పంపగా ఎంపిక చేయబడిన చిన్నారులకు న్యాయ నిర్ణేతల ముందు పోటీ నిర్వహించబడుతుంది. 13 తరగతులు, 46 తరగతులు, 710 తరగతులు 1,2,3 విభాగలుగా పోటీ ఉంటుందని తెలిపారు.3 నిమిషాల వ్యవధిలో కథ చెప్పవలసి ఉంటుందని, నీతి, విలువలు, మంచిని పెంచేలా కథలు ఉండాలని,ప్రతి ఒక్కరికి ప్రశంసా పత్రం అందించబడునని తెలిపారు. విజేతలకు బహుమతులు అందించబడతాయని, చెప్పే కథ వ్రాత ప్రతితో ఫోటో జత చేసి అందించాల్సి ఉంటుందని, ఎంపిక చేయబడిన చిన్నారుల కథలన్ని పుస్తకరూపంలో అచ్చు వేయబడతాయని తెలిపారు.

## అమెరికా పర్యటన ముగించుకుని హైదరాబాద్‌కు మహిపాల్ రెడ్డి

**ప్రజాపక్షం/మనోహరాబాద్:** తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిట్కుల మహిపాల్ రెడ్డి ఇటీవల అమెరికాలో తన కూతురు చదువు పూర్తి చేసుకొని డిగ్రీ పట్టా పొందిన సందర్భంగా ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి ఆ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి ఆయ న అమెరికాలోని కొన్ని ప్రదేశాలను పర్యటించారు. తిరిగి శనివారం రాత్రి స్వదేశానికి చేరుకున్నారు. హైదరాబాద్ లోని శంషాబాద్ ఎయిర్పోర్టులో ఆయన అడుగుపెట్టగానే గజ్వేల్, మెదక్ నియోజకవర్గాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో వచ్చి మహిపాల్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మల్కాజ్గిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు ఆదివారం మహిపాల్ రెడ్డికి స్వాగతం చెబు తూ పుష్పగుచ్ఛం అంద



జేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకు లు కావేరి వెంకట రెడ్డి, జావిద్ పాషా, ధర్మేంద్ర ముదిరాజ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు,కార్యకర్తలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ లర్నింగ్ భవిష్యత్తులో విద్యకు కీలకం

**ప్రజాపక్షం/నర్సాపూర్:** ఏఐ మరియు డిజిటల్ లర్నింగ్ భవిష్యత్ విద్యకు కీలకమని బీవీఆర్ఐటి డైరెక్టర్ డా॥ కే.లక్ష్మి ప్రసాద్, ప్రిన్సిపల్ డా॥ సంజయ్ దూబే, హెచ్ ఓ డి డా॥ దశరధ రామయ్య పేర్కొన్నారు. నర్సాపూర్ పట్టణ సమీపంలోని బి వి ఆర్ ఐ టి కళాశాలలో బివిఆర్ఐటి ఆధ్వర్యంలో జేఎన్టీయూ హైదరాబాద్, తెలంగాణ ప్రభుత్వం సహకారంతో నిర్వహించిన ఏఐ మరియు డిజిటల్ లర్నింగ్ వర్క్ షాప్ ఆదివారం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పాఠశాల విద్యార్థులకు ఏఐ మరియు డిజిటల్ లెర్నింగ్ సాంకేతికతపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకొని నూతన ఆవిష్కరణల వైపు అడుగులు వేయాలని సూచించారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకత, సాంకేతిక నైపుణ్యాలు మరియు భవిష్యత్ అవకాశాలపై అవగాహన పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ వర్క్‌షాప్ విజయవంతం కావ



డానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ వారు అభినందనలు తెలియజేశారు. ఈ వర్క్‌షాప్‌లో మంగలి సాయికిరణ్, కోత చంద్రకళ వనరుల వ్యక్తులుగా వ్యవహరించి, కృత్రిమ మేధస్సు, మెషిన్ లెర్నింగ్, డిజిటల్ లెర్నింగ్ టూల్స్ మరియు వాటి అనువర్తనాలపై సవివరంగా వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు అత్యంత ఉత్సాహంగా స్పందించి, చురుకుగా పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన సర్టిఫికెట్ ప్రదానోత్సవంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు.

## పిల్లల సమస్యల పరిష్కారానికి సమష్టిగా కృషి చేయాలి

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా హనుమకొండలోని ఐడీఓసీ సముదాయంలో స్నేహ బాలికల పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు.జిల్లాలోని 12 మండలాల నుండి స్నేహ బాలికలు, ఉత్తమ ఉల్లాస్ అభ్యాసకురాలు, ఉత్తమ ఉల్లాస్ స్వచ్ఛంద కార్యకర్త, మహిళా సంఘాల అధ్యక్షులు, సంబంధిత సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన బాలల పార్లమెంట్‌లో స్నేహ సంఘాల పురోగతి, ప్రస్తుత పరిస్థితులు, బాలల భద్రత, రక్షణ, పాఠశాలలు, గ్రామాల భద్రత, విద్య, పారిశుధ్యం – ఆరోగ్యం – రవాణా, సాధికారత తదితర అంశాలపై బాలికలు చర్చించి తమ అభిప్రాయాలు, సూచనలు వెల్లడించారు.పిల్లలు తమ గ్రామాలు, పాఠశాలలు, సమాజంలో ఎదుర్కొంటున్న సమస్యలను వివరించడంతో పాటు వాటి పరిష్కారానికి చేపట్టాల్సిన చర్యలపై సూచనలు చేశారు. బాలల హక్కుల పరిరక్షణ, విద్యాభివృద్ధి, సురక్షిత వాతావరణం కల్పించడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, అదనపు జిల్లా



గ్రామీణాభివృద్ధి అధికారి, జిల్లా మహిళా, శిశు సంక్షేమ అధికారి, జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారి, వయోజన విద్య ఉప సంచాలకులు, పోలీసు శాఖ అధికారులు, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు తదితరులు పాల్గొన్నారు.అధికారులు బాలికలు ప్రస్తావించిన అంశాలను శ్రద్ధగా విని, వారి అవసరాలను పరిగణనలోకి తీసుకొని తగిన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. సమాజ అభివృద్ధిలో బాలల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని పేర్కొంటూ కార్యక్రమంలో పాల్గొన్న బాలికలను అభినందించారు.

## సబ్సిడీపై జనము విత్తనాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### చైర్మన్ రాజు యాదవ్

**ప్రజాపక్షం/రేగోడు:** రైతులు సబ్సిడి పై జనము విత్తనాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని పిఎసిఎస్ రాజు యాదవ్ అన్నారు ఆదివారం అన్నారు జనము ఒక బస్తా నలబై కిలోలు ఉంటుందని సబ్సిడి పై ఇవ్వడం జరుగుతుందని అన్నారు రైతులు పట్టాదార్ పాస్ పుస్తం ఆధార్ కార్డు జిరాక్సతో తీసుకెళ్లాలని అన్నారు

## ట్రిపుల్ ఐటికి మోడల్ పాఠశాల విద్యార్థుల ఎంపిక

**ప్రజాపక్షం/రేగోడు:** బాసర త్రిబుల్ ఐటీకి రేగోడ్ మండల నుంచి ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు ఎంఈఓ గురునాథ్ ఆదివారం తెలిపారు మోడల్ పాఠశాలలో చదివిన హర్షవర్ధిని నిక్షిత విద్యార్థులు ఎంపికైనరు త్రిబుల్ ఐటీకి ఎంపికైన విద్యార్థులు మోడల్ పాఠశాల ఉపాధ్యాయులు ప్రిన్సిపాల్ అభినందించారు

## కొత్త హెల్త్ స్కీంతో గందరగోళం...

### స్కీంపై ఉపాధ్యాయ,ఉద్యోగుల ఆగ్రహం...

### 1.5% నిర్బంధ కోతను వెనక్కి తీసుకోవాలి..

### రాష్ట్ర ఉపాధ్యక్షుడు కురాకుల శ్రీనివాస్

**ప్రజాపక్షం/సిద్దిపేటఅర్బన్:** రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన ఎంప్లాయిస్ హెల్త్ స్కీం హెల్త్ కేర్ ట్రస్ట్ అమలు విధానంతో ఉపాధ్యాయ,ఉద్యోగ వర్గాలలో గందరగోళ పరిస్థితి నెలకొందని టిఎస్ సిపిఎస్ ఇయు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కురాకుల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ జీతంలో1.5 శాతం నిర్బంధ కోతను వెంటనే ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలన్నారు. రిటైర్డ్ ఉద్యోగులకు న్యాయం చేయాలని,ముందస్తు సమాచారం స్పష్టమైన మార్గదర్శకాలు లేకుండా ఏకపక్షంగా ఉద్యోగుల బేసిక్ పే నుండి 1.5% నిర్బంధంగా జీతాల కోత విధించడాన్ని,ఈ పథకంలో సిపిఎస్ రిటైర్డ్ ఉద్యోగుల పట్ల ప్రభుత్వం అవలంబిస్తున్న సాంకేతిక వివక్షపై యూనియన్ వ్యతిరేకిస్తుందని తెలిపారు. హెల్త్ కార్డుల మంజూరు వాటి వినియోగంపై ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలను విడుదల చేయలేదని అన్నారు. ఆసుపత్రులతో ఒప్పందాలు శూన్యమని,ఏ ఆసుపత్రిలో ఉచిత వైద్యం అందుతుందో స్పష్టమైన జాబితాలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి గందరగోళ పరిస్థితులను అదుపు చేసి ఉద్యోగుల ప్రయోజనాలను కాపాడాని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకులు తదితరులు పాల్గోన్నారు.

## జెడ్‌పిహెచ్‌ఎస్ ముస్లాపూర్ విద్యార్థులు ఐఐఐటికి ఎంపిక




**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** మండలంలోని పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ ముస్లాపూర్ పాఠశాలకు చెందిన 7 మంది విద్యార్థులు బాసరా IIITలో ప్రవేశానికి ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణమని హెచ్ఎం రమేష్ అన్నారు. సందర్భంగా మాట్లాడుతూ పాఠశాల నుండి ఎంపికైన విద్యార్థులు 1. నేహా 2. నందు 3. దుర్గప్రసాద్ 4. భువనేశ్వరి 5. సాయికుమార్ 6. నవప్రసన్న 7. అంజయ్య ను అభినందించారు. వారి కృషి, పట్టుదల మరియు ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం వల్ల ఈ విజయం సాధ్యమైందని,భవిష్యత్తులో కూడా ఉన్నత లక్ష్యాలను సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం కూడా విద్యార్థులను ప్రశంసిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ విజయం పాఠశాలలో చదువుతున్న ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. విద్యార్థుల ఈ అద్భుత విజయంపై అధికారులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.